# ఈనాడు కర్ణాటక

బుధవారం 18 ఏప్రిల్ 2018 12 పేజీలు

## బళ్లారి జోన్


# వ్యక్తిగత శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

**బళ్లారి, న్యూస్‌టుడే:** మహిళలు వ్యక్తిగతంగా శుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని భారతీయ కుటుంబ యోజనా అధికారిణి విజయలక్ష్మి సూచించారు. కుడితిని ఏసీసీ సిమెంట్ వర్క్స్, ఫోరం ఫర్ రూరల్ డెవలప్‌మెంట్, భారతీయ కుటుంబ యోజన సంస్థ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం కుడితినిలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు చెప్పుకోలేని రోగాలతో బాధపడుతుంటారు. వాటిని వైద్యులకు వివరించి ప్రాథమిక దశలోనే చికిత్స పొందాలని సూచించారు. గర్భిణులు పౌష్టిక ఆహారం, శుద్ధమైన తాగునీటిని తీసుకోవాలి. తరచూ వైద్యులను సంప్రదించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏసీసీ సి.ఎస్.ఆర్. మేనేజర్ రామాంజులు మాట్లాడుతూ మనం నివసించే ప్రదేశాలు, పని చేసే చుట్టుపక్కల ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మహిళలు లేని ఇళ్లు ఊహించుకోవడం కష్టం. వారితో శుభ్రంగా ఉంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం శిబిరానికి తరలివచ్చిన 125 మందికి చికిత్సలు అందజేసి ఉచితంగా మందు బిళ్లలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కె.వి. లక్ష్మీనారాయణ, ఆరతి, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న విజయలక్ష్మి, చిత్రంలో లక్ష్మీనారాయణ తదితరులు

EENADU Karnataka Daily on 18/04/18